బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయం 14 రోజులు ఉండడంతో నియోజకవర్గంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా జీడిమెట్ల డివిజన్‌లో బీజేపీ నాయకులు ప్రచారంలో జోరు పెంచారు. డివిజన్‌లోని వేంకటేశ్వరకాలనీ ఈస్ట్, వేంకటేశ్వరకాలనీ వెస్ట్, న్యూ వివేకానందానగర్‌ల్లో ఇంటింటా ప్రచారాన్ని మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి కార్యకర్తలతో నిర్వహించారు. బీజేపీ అమలుపరిచిన సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ, ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరారు. వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఉమాపతి, బాలరాజ్, ప్రసాద్‌శర్మ, రవీందర్, శ్రావణ్ పాల్గొన్నారు.

మౌలాలి: బీజేపీతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం మల్కాజిగిరికి చెందిన టీడీపీ నాయకులు, అడ్వకేట్ సుధీర్, ఫోరమ్ ఫర్ బెటర్ మల్కాజిగిరి ఉపాధ్యక్షుడు రాకేష్ తదితరులు ఈటల సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. మోహన్‌యాదవ్, భాను, కృష్ణ, శ్రీలతరెడ్డి, దీప్తి, సంధ్య, వేణు, మహేష్‌యాదవ్, రాజశేఖర్, మహేందర్ పాల్గొన్నారు.

● బీజేపీని గెలిపించాలి

మౌలాలి డివిజన్‌లోని అక్షిత అపార్ట్‌మెంట్‌లో కార్పొరేటర్ గున్నాల సునీతా యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున విచ్చేసి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వాసుదేవ రావు, డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, లింగరావు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: కేంద్రంలోని బీజేపీ సర్కార్ అన్ని వర్గాల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తెలిపారు. మండలంలోని కచవానిసింగారం, సుప్రభాత్‌టౌన్‌షిప్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ మోదీ గ్యారంటీతో దేశంలో బీజేపీకి 400 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.



ప్రజలకు కరపత్రాన్ని అందజేస్తున్న భరత్ సింహారెడ్డి

రామంతాపూర్: రామంతాపూర్‌లో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ఈటలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వారితో పాటు రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీనివాణి వెంకట్‌రావు, కౌన్సిలర్ రావుల రవీందర్‌గౌడ్, సీనియర్‌నాయకులు పాల్గొన్నారు. బాలకృష్ణనగర్, రామంతాపూర్ డివిజన్, 265 బూత్ పరిధిలో సోమవారం బూత్ అధ్యక్షుడు పదిగం బాలాజీ, కో ఆర్డినేటర్ నాగేస్ ఆధ్వర్యంలో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్‌రావు మహిళా కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు

మచ్చబొల్లారం: సోమవారం బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా మీడియా కన్వీనర్ వై గోపి ఆధ్వర్యంలో మచ్చబొల్లారం డివిజన్ పలు కాలనీలలో ఈటలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు.



టీడీపీ నాయకులకు కండువా కప్పుతున్న ఈటల రాజేందర్



మౌలాలి డివిజన్‌లోని అక్షిత అపార్ట్‌మెంట్‌లో ప్రచారం చేస్తున్న ఈటల జమున, కార్పొరేటర్ సునీతాయాదవ్

లక్ష్మారెడ్డి గెలుపునకు సహకరించాలి

● ఎన్నికల్లో కుమార్తె ప్రచారం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి, దేవీనగర్, కేరళకాలనీ, దయార్‌గూడ ప్రాంతాల్లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె మౌనిక ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు ప్రజలు సహకరించాలని కోరారు. ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్, ప్రభాకర్, కాలనీవాసులు, బస్తీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీలో ప్రచారం చేస్తున్న మౌనిక, కార్పొరేటర్ శిరీష, నాయకులు



ఏఎస్‌రావునగర్‌లో ప్రచారం చేస్తున్న రాగిడి రజనీ లక్ష్మారెడ్డి

రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి, కుమార్తె ప్రచారం

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజనీరెడ్డి సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డి, డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ రామారావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన జడ్‌సీ

గచ్చిబౌలి, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ స్నేహ షబరీష్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో 7 లక్షలా 57 వేలా 478 మంది ఓటర్లు ఉండగా వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు 648 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నీరు, ఫ్యాన్లు, ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దీనిలో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి వసతులు ఏవిధంగా ఉన్నాయో సోమవారం ఆమె పరిశీలించారు. సెక్టార్ ఆఫీసర్లు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి నివేదికను ఇవ్వాలని ఆదేశించారు. శేరిలింగంపల్లి శ్రీరాంనగర్‌కాలనీ, గచ్చిబౌలి జిల్లా పరిషత్ పాఠశాల, సాయిరాం పాఠశాల, అంజయ్యనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు సదుపాయాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని ప్రాంతాల్లో ఓటర్ స్లిప్‌ల పంపిణీ అంశాన్ని బస్తీలు, కాలనీల్లో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు పారిశుధ్య అధికారులు మహేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



గచ్చిబౌలిలోలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న జడ్‌సీ స్నేహషబరీష్

పార్కును పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ సమతానగర్‌లోని పార్కును స్థానికులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పార్కును పరిశీలించడం జరిగిందన్నారు. పార్కులో మౌలిక వసతులు కల్పించాలని వాకర్స్‌ను ఆయనను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన వాకింగ్ చేసే వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



సమతానగర్‌లో స్థానికులు, వాకర్స్‌తో కలిసి పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

సాలార్‌జంగ్ మ్యూజియంలో సమ్మర్ ఆర్ట్ క్యాంపు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): సాలార్‌జంగ్ మ్యూజియంలో మే 14 నుంచి మే 28 వరకు సమ్మర్ ఆర్ట్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్యాంప్‌లో 8 నుంచి 15 ఏళ్ల మధ్యలో ఉన్న విద్యార్థులు మాత్రమే పాల్గొనవచ్చు. దరఖాస్తులు మ్యూజియం రిసెప్షన్ కౌంటర్‌లో మే 5వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల వివరాలు మే 6న వెల్లడిస్తామని, రూ.1000 ఫీజుతో యోగా, డ్రాయింగ్, పెయింటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మట్టి బొమ్మలు, కుండల తయారీ తదితర అంశాలపై శిక్షణ ఇస్తామని నిర్వాహకులు తెలిపారు.

● జవహర్ బాలభవన్‌లో..

పబ్లిక్ గార్డెన్‌లో ఉన్న జవహర్ బాలభవన్‌లో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు భరతనాట్యం, కూచిపూడి, కథక్, శాస్త్రీయ నృత్యాలు, సంగీతం, తబల, వీణ, మృదంగం, డ్రాయింగ్, పెయింటింగ్, కరాటే, చెస్, క్యారమ్స్, టేబుల్ టెన్నిస్‌లలో శిక్షణ ఇస్తారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జవహర్ బాలభవన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

మహిళను బెదిరించి రూ.18.5 లక్షలు స్వాహా

హైదరాబాద్ సిటీ/హిమాయత్‌నగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళను బెదిరించిన సైబర్ నేరగాడు రూ.18.5 లక్షలు కాజేశాడు. నగరానికి చెందిన ఓ మహిళ(51)కు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. 'డీహెచ్‌ఎల్ కొరియర్ ముంబై నుంచి ఫోన్ చేస్తున్నామని, మీకు చైనా నుంచి వచ్చిన పార్సిల్‌లో డెబిట్ కార్డులు, పాస్‌పోర్టులు, ఎండీఎంఏ డ్రగ్ ఉనాయి'అని చెప్పారు. నిమిషాల వ్యవధిలో పోలీస్ అధికారి డీపీఉన్న వాట్సాప్ నంబర్ నుంచి సైబర్‌నేరగాడు వీడియో కాల్ చేశాడు. తాను ముంబై క్రైంబ్రాంచ్ అధికారినని పరిచయం చేసుకున్నాడు. 'మీకు వచ్చిన పార్సిల్‌లో ఎండీఎంఏ ఉంది.. మీపై కేసు నమోదైంది'అని చెప్పి భయపెట్టాడు. ఆమె ఆధార్, బ్యాంకు ఖాతాల వివరాలు సేకరించాడు. 'మీ ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఖాతాల ద్వారా విదేశాలకు అక్రమంగా డబ్బు తరలించిన కేసు కూడా నమోదైంది'అని చెప్పాడు. దాంతో భయపడిన మహిళ డబ్బు అక్రమరవాణా, డ్రగ్స్‌కు తనకు ఎలాంటి సంబంధమూ లేదని, తనను కేసు నుంచి కాపాడాలని కోరింది. 'మీ ఇతర ఖాతాల్లో ఉన్న డబ్బు స్కాన్ చేయాలి'అని చెప్పాడు. అతడి సూచనల మేరకు మహిళ ఇతర ఖాతాల్లో ఉన్న డబ్బును ఒకే ఖాతాలోకి వేసి, ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను సైబర్ నేరగాడికి ఇచ్చింది. వీటి సాయంతో మహిళ ఖాతా నుంచి రూ.18.5 లక్షలు కాజేశాడు. దాంతో మోసపోయానని గ్రహించిన మహిళ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

పార్ట్‌టైం జాబ్ పేరుతో రూ. 6.72 లక్షలు

పార్ట్‌టైం జాబు ద్వారా నెలకు లక్షలు సంపాదించవచ్చని నమ్మించిన సైబర్ నేగరాళ్లు నగరవాసి నుంచి రూ.6.72 లక్షలు కాజేశారు. సోషల్‌మీడియాలో ప్రచారం చేసుకున్న సైబర్ నేరగాళ్లు బాధితుడిని మహీంద్రా డెవలపర్స్ వెబ్‌సైట్‌లో చేర్చారు. పెట్టుబడి పెట్టి టాస్కులు చేస్తే డబ్బులు వస్తాయని నమ్మించారు. ముందుగా రూ.10 వేలు డిపాజిట్ చేసి, టాస్కులు పూర్తి చేసినందుకు రూ.16500 ఇచ్చారు. నమ్మకం కుదరడంతో సైబర్ నేరగాళ్లు సూచించిన విధంగా రూ.6.72 లక్షలు డిపాజిట్ చేయించుకున్నారు. తర్వాత లాభాలు రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం

జీడిమెట్ల, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సంక్షేమం సాధ్యమవుతుందని ఆ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డికి మద్దతుగా సుభాష్‌నగర్ డివిజన్‌లోని నరసింహబస్తీ, పాండుబస్తీ, దయానంద్‌నగర్, సంతోష్‌నగర్, ప్రియాంకనగర్, కృషి కాలనీలలో ప్రచారం చేశారు. డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మాజీకౌన్సిలర్ రంగారావు, నాయకులు గుంజా శ్రీనివాస్, రాములు, కుమ్మర శంకర్, సంజీవ్, వాణి, వినోద, మస్తానమ్మ, నాగరాజు పాల్గొన్నారు.



చిత్తారమ్మబస్తీలో ప్రచారం చేస్తున్న శ్రీరంగం

● **బాలానగర్:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని పీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ప్రజలకు సూచించారు. సునీతామహేందర్‌రెడ్డికి మద్దతుగా బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్ ఆధ్వర్యంలో చిత్తరమ్మబస్తీ, కోమటిబస్తీలో చేపట్టిన ఎన్నికల ప్రచారం చేశారు.

● కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ దళిత వికాస సమితి సంపూర్ణ మద్దత్తును ప్రకటించింది. బాలానగర్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇంచార్జి బండి రమేష్‌ను కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో పట్నం సునీత మహేందర్‌రెడ్డికి మద్దతు తెలిపారు.

హెచ్‌ఎంటీహిల్స్‌లో చేనేత వస్త్ర ప్రదర్శన

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్ హెచ్‌ఎంటీహిల్స్ కమ్యూనిటీహాల్లో చేనేత, హస్తకళల ఎగ్జిబిషన్ ప్రారంభం అయింది. కళా సిల్క్ సొసైటీ ఆధ్వర్యంలో చేనేత కళాకారులను మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వికాస్‌జైన్ తెలిపారు. తెలంగాణ సంస్కృతితో పాటు పోచంపల్లి చీరలు, వెస్ట్ బెంగాల్ జాంధాన్ని శారీస్, రాజస్థానీ కోటా శారీస్, మంగళగిరి, ఉప్పాడ, చీరాల, వెంకటగిరి, ధర్మవరం చీరలు, కలంకారీ చేనేత డ్రెస్ మెటీరియల్, లక్నో చికెన్ వర్క్ కుర్తీస్, తిరోక్ వస్త్రాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మే 8వ తేదీ వరకూ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలిపారు.



చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న మహిళలు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

రాయదుర్గం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయం ఎదురుగా ఆదివారం ఉదయం ద్విచక్రవాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు చికిత్స నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఎవరైన గుర్తిస్తే పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



గుర్తు తెలియని వ్యక్తి

తప్పిపోయిన బాలిక..

● గంటలో ఆచూకీ కనుగొన్న పోలీసులు

అల్లాపూర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పర్వత్‌నగర్‌లో బాలిక తప్పిపోయిన ఫిర్యాదు అందిన గంట వ్యవధిలోనే ఆచూకీ కనిపెట్టినట్లు ఎస్‌హెచ్ఓ వెంకటరెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటల సమయంలో ఇంటి ముందు ఆడుకుంటున్న హాసిని(8) ఉన్నటుండి ఎటో వెళ్లిపోయింది. ఎంత వెదికినా బాలిక ఆచూకీ తెలియలేదు. దీంతో అల్లాపూర్ పోలీసులకు హాసిని తల్లి కావ్య సోమవారం ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులకు చిన్నారి ఆచూకీని గంట వ్యవధిలోని కనుగొని హాసినిని తల్లిదండ్రులకు అప్పగించారు.



బాలికను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్‌హెచ్ఓ వెంకటరెడ్డి

తండ్రి వేధింపులతో బాలిక ఆత్మహత్య

రాయదుర్గం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన తండ్రి వేధింపులు తాళలేక ఓ బాలిక ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. టెలిఫోన్‌కాలనీలో నివసిస్తున్న ఓ వ్యక్తి మద్యానికి బానిసయ్యాడు. రోజూ తాగొచ్చి కుమార్తె(15)ను దూషిస్తూ వేధించేవాడు. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో తల్లి డ్యూటీకి వెళ్లింది. తండ్రి వేధింపులతో విసిగిపోయిన బాలిక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబసభ్యులు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

అనుమతులు లేని నిర్మాణాల కూల్చివేత

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 29(ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలను మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు సోమవారం కూల్చివేశారు. కొంపల్లి మున్సిపాలిటీలో రోజురోజుకు నిర్మాణ రంగం పుంజుకుంటోంది. కొందరు మున్సిపల్ అధికారుల అనుమతులు లేకుండానే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. నిర్మాణాల సమయంలో మున్సిపల్ సిబ్బంది డబ్బులు తీసుకుని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంపల్లిలోని జయభేరిలోని పుడెన్షియల్ బ్యాంక్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నాలుగు దుకాణ సముదాయాలను కూల్చివేశారు. ఈ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను రెండుసార్లు కూల్చి వేసినట్లు స్థానికులు తెలపారు.



దుకాణ సముదాయాలనుకూల్చివేస్తున్న సిబ్బంది

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

రాయదుర్గం, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి మసీద్‌బండ ఎస్‌ఎంఆర్ ఐకానియాలో మేస్త్రి పని చేస్తున్న బెంగాల్‌కు చెందిన నసీం అక్తర్(22) ఆదివారం నుంచి కనిపించకుండా పోయాడు. తన తమ్ముడు కనిపించడం లేదంటూ అబ్దుల్ తహీర్ ఎస్‌ఎంఆర్ యాజమాన్యానికి తెలిపారు. అయితే సోమవారం ఉదయం 7 గంటలకు నసీం అక్తర్ మృతదేహం సెల్లార్ గుంతలో గుర్తించినట్లు సెక్యూరిటీ సిబ్బంది సమాచారం ఇచ్చారు. దీంతో మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.



వసీంఅక్తర్ (ఫైల్)

పబ్‌లో వెయిటర్‌పై బౌన్సర్ దాడి

గచ్చిబౌలిలోని ఓ పబ్‌లో గోల్కొండకు చెందిన మసూద్ అహ్మద్ ఫారుఖీ బౌన్సర్‌గా పని చేస్తున్నాడు. అదే పబ్‌లో పని చేస్తున్న వెయిటర్ హృతిక్ పనిచేస్తున్నాడు. కాగా సోమవారం హోటల్‌కు వచ్చిన విజిటర్ ఫుడ్ బాగోలేదు మార్చాలని బౌన్సర్ ఫారుఖీకి చెప్పారు. అతడు వెయిటర్ వద్దకు వెళ్లి విషయం చెప్పడంతో ఇద్దరి మధ్య గొడవ మొదలైంది. దీంతో బౌన్సర్ హృతిక్‌పై దాడి చేశాడు. దీంతో అతను తన బంధువులకు ఫోన్‌చేయడంతో సుమారు 8 మంది పబ్‌కు వచ్చి బౌన్సర్‌పై దాడికి పాల్పడారు. దీంతో కిందపడిన ఫారుఖీ కత్తితో హృతిక్ సంబంధించిన వారిపై దాడి చేశారు. ఈ దాడిలో అనిల్, మల్లికార్జున్‌కు గాయాలయ్యాయి. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చేవెళ్లలో ఆరు గ్యారెంటీల అమలు బాధ్యత నాదే

● కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి



ఆల్విన్‌కాలనీ పీజేఆర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

పీజేఆర్‌నగర్‌లో ప్రచారం

హైదర్‌నగర్, ఏప్రిల్ 29 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి కరపత్రాలు అందించి కాంగ్రెస్‌కు ఓట్లువేసి రంజిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఆరు గ్యారెంటీల అమలు బాధ్యత తనదేనని తెలిపారు. కార్యక్రమంలో రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, సీహెచ్ భాస్కర్, పాండుగౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు

చందానగర్: శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మిరియాల రాఘవరావు, ఆయన తనయుడు ప్రీతం చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సీఎం రేవంతర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మొయినాబాద్ రూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను చేవెళ్లలో అమలుచేసే బాధ్యత తనదని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీంభరత్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అజీజ్‌నగర్, హిమాయత్‌నగర్ గ్రామాల్లో సోమవారం రోడ్డుషో నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 లోపు రూ. 2 లక్షల రుణమాఫీ ఖచ్చితంగా చేస్తుందని చెప్పారు. తెలంగాణలో మాదిరిగానే దేశంలో అత్యధిక సీట్లు సాధించి రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. బీజేపీ నాయకులు అభివృద్ధి గురించి కాకుండా మతం, కులం ప్రతిపాదికన ప్రజలను వేరు చేసి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాను స్థానికంగా క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకున్నానని.. తనన ఎంపీగా గెలిపిస్తే ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవచేస్తానని చెప్పారు. అనంతరం పెద్దమంగళారం గ్రామంలో, మొయినాబాద్ మండల కేంద్రంలోని ఓ గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో పాలొని నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి రంజిత్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరిసతీష్, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబాద్ దర్శన్, మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి మాణెయ్య, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

● చేవెళ్లలో కాంగ్రెస్‌దే గెలుపు: పారిజాత

సరూర్‌నగర్: చేవెళ్లలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, తమ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలువనున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. సోమవారం అల్మాస్‌గూడలోని చప్పిడి అడివిరెడ్డి గార్డెన్స్‌లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య నేతల సమావేశం లో ఆమె పాల్గొన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పి.గణేశ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రవికాంత్‌గౌడ్ పాల్గొన్నారు.



మిరియాల రాఘవరావును పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



హిమాయత్‌నగర్‌లో నిర్వహించిన రోడ్డుషోలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

● రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి: భాస్కర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని రామకృష్ణాపురం డివిజన్‌లో మంగళవారం జరుగనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆర్‌కేపురంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా రంజిత్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలుగా మనపై ఉందన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్‌నగర్‌లో జరుగనున్న సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, ఆర్‌కేపురం డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, తలాటి రమేష్, జ్ఞానేశ్వర్‌యాదవ్, యాదవరెడ్డి పాల్గొన్నారు.

రాజేంద్రనగర్: చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. సోమవారం రాజేంద్రనగర్, బుద్వేల్, మాణిక్యమ్మకాలనీ, లక్ష్మీగూడ వాంబే కాలనీ, గణేశ్‌నగర్, మైలార్‌దేవుపల్లి ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు సానెం శ్రీనివాస్‌గౌడ్, బాల్‌రాజ్ సమక్షంలో వేర్వేరుగా ప్రచారం చేశారు.